అమూల్ డెయిరీని పరిశీలించిన కలెక్టర్

అమూల్ డెయిరీని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: అమూల్ డెయిరీ ఆవరణలో ఉన్న జగిల్‌క్లిరెన్స్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం డిసిఓ బ్రహ్మానంద రెడ్డితో కలసి అమూల్ డెయిరీని పరిశీలించి డెయిరీ ఆవరణలో ఉన్న జగిల్స్‌తో పాటుగా ఉన్న వేస్టేజిని వారంలో పూర్తిగా తొలిగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డెయిరీకి సంబంధించి పనులు ప్రారంభించుకొనుటకు వీలుపడుతుందని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట డెయిరీ అభివద్ధి అధికారి రవి చంద్రన్, వనిజ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటర్ల నమోదు

జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి చిత్తూరు అర్బన్
ఓటర్ల నమోదు కార్యక్రమం పారదర్శకంగా జరుగుతోందని, ఇందుకోసం క్షేత్రస్థాయి, మండల స్థాయి, అధికారులను నియమించడం జరిగిందని, బిఎల్‌ఏలు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశపు మందిరంలో రాజకీయపార్టీలకు సంబంధించిన ప్రతినిధులతో ఓటర్ల మార్పులు చేర్పుల ప్రక్రియకు సంబంధించి సమావేశం డిఆర్ఓ ఎన్.రాజశేఖర్‌తో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కొన్ని పార్టీలు ఇప్పటికే బిఎల్‌ఏలను నియమించుకోవడం జరిగిందని ఓటర్ల నమోదు మార్పులు, చేర్పులు సంబంధించిన ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయిలో బిఎల్వోలు పనిచేస్తున్నారని తెలిపారు. మండలస్థాయి నియోజకవర్గస్థాయి అధికారులను పర్యవేక్షణ కోసం నియమించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు ఈ ప్రక్రియ దాదాపు 45 శాతం పూర్తి అయిందని వేగవంతంగా చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ కార్యక్రమం ఆఫ్‌లైన్ విధానంలో జరుగుతోందని తర్వాత ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియలో ప్రధానంగా సపోర్టెడ్ డాక్యుమెంట్లు వచ్చిన తర్వాతనే నిర్వహించడం జరుగుతుందని మార్పులు చేర్పులు విషయంలో బిఎల్‌ఏలు బిఎల్‌ఓలతో కలిసి నిర్వహిస్తున్నారని అన్నారు. ఎక్కడ ఇటువంటి ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించడం జరుగుతుందన్నారు. తొలగింపులు జరగాలంటే తప్పనిసరిగా వారికి సమాచారం అందజేయడం జరుగుతుందని అంటూ ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు విషయంలో ఎటువంటి అజాగ్రత్తలు ఉండవని అన్నారు. ఇంకా ఏవైనా సమాచారాలు అవసరం అయితే ఓటర్ హెల్ప్‌లైన్ ద్వారా కూడా పరిశీలించు కోవచ్చునన్నారు. బిఎస్పి తరపున లోకనాథన్, భాస్కర్, సిపిఐ నాగరాజన్, సిపిఎం సురేంద్ర, కాంగ్రెస్ నుంచి పరదేశి, టిడిపి నుంచి సురేంద్ర కుమార్, వైఎస్ఆర్సిపి నుంచి ఉదయ్ కుమార్‌లు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న జెసి

25న నగరికి సిఎం రాక

ఏర్పాట్లపై అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష

సీఎం పర్యటన ఏర్పాట్లపై సమీక్షిస్తున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఈనెల 25వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి నగరి పర్యటనను అన్ని శాఖల అధికారు సమన్వయంతో పనిచేసి విజయవంతంగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశం హాల్‌లో అడిషనల్ ఎస్పీ సుధాకర్, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్‌తో కలసి సిఎం నగరి పర్యటనకి సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై అన్నిశాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఈనెల 25న నగరి పట్టణంలో జగనన్న విద్యాదీవెన పంపిణీ కార్యక్రమానికి రానున్నారని, ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని వారికి కేటాయించిన పనులను పూర్తి చేయాలన్నారు. అధికారులకు కేటాయించిన విధులను బాధ్యతతో నిర్వహించి ఎటువంటి చిన్న పొరపాట్లకు తావు లేకుండా పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి శాఖల వారీగా కేటాయించిన విధులు నిర్వహణపై అధికారులతో సమీక్షించారు. సమావేశంలో జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, డిఆర్డీఏ, మెప్మా, డ్వామా, హౌసింగ్ పిడిలు, తులసి, రాధమ్మ, గంగాభవాని, పద్మనాభం, ఎస్ఈ పంచాయతీరాజ్ చంద్రశేఖర్ రెడ్డి, డీఈఓ విజయేంద్ర రావు, బిసి సంక్షేమ, సాంఘిక సంక్షేమ శాఖల డీడీలు రబ్బానీ బాషా, డాక్టర్ రాజ్యలక్ష్మి, సమగ్ర శిక్ష పిఓ వెంకట రమణారెడ్డి, ఆర్‌టిసి ఆర్ఎం జితేంద్రనాథ్ రెడ్డి, డిటిసి నిరంజన్ రెడ్డి, విద్యుత్ శాఖ ఈఈ హరి, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ప్రభావతి దేవి, డిపిఓ లక్ష్మి, సిపిఓ ఉమాదేవి, సమాచార శాఖ ఇంచార్జి డిడి పద్మజ, చిత్తూరు ఆర్డీఓ రేణుక పాల్గొ న్నారు.

కార్పొరేట్‌కు ధీటుగా ఆరోగ్య సేవలు

జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

ప్రజాశక్తి- వి.కోట: రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో కార్పొరేట్‌కు దీటుగా మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం కషిచేస్తోందని చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు తెలిపారు. మండల కేంద్రమైన వికోట లోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పిటల్‌లో మౌలిక సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ హాస్పిటల్‌లో తాగునీరు, విద్యుత్‌సమస్య తీవ్రంగా ఉందని వివరించారు. సంబంధిత అధికారులను పిలిపించుకొని తక్షణమే సమస్యను పరిష్కరించారు. జెడ్‌పి నిధులతో నూతన బోరు మోటార్‌ను మంజూరు చేసి తక్షణమే బోరు మోటార్ ఏర్పాటు చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ అధికారులను తక్షణమే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులు చేపట్టి 24 గంటలు హాస్పిటల్‌లో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం వి.కోట 30పడకల ప్రభుత్వ హాస్పిటల్‌ను 100 పడకల హాస్పటల్‌గా అభివద్ధి చేసేందుకు సంబంధిత అధికారులకు ప్రతిపాదనలు పంపాలని మెడికల్ ఆఫీసర్‌ని ఆదేశించారు. వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్యసేవల అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కేశవులు, డాక్టర్ మురళీకష్ణ, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ సల్మా, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తున్న జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

రేపటిలోగా పూర్తిస్థాయిలో పంపిణీ : జెసి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రభుత్వ ప్రాధాన్యతల మేరకు కార్యక్రమాలు నిర్వహించాలని, రేషన్ పంపిణీ కార్యక్రమం ఎండియు వాహనాల ద్వారా గురువారం సాయంత్రం లోపల పూర్తిచేయాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరం నుంచి జిల్లా అధికారులతో సమావేశమై క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈసందర్భంగా జెసి మాట్లాడుతూ గురువారం సాయంత్రం లోపల ఎండియు వాహనాల ద్వారా రేషన్‌పంపిణీ కార్యక్రమం పూర్తిచేయాలని ఎట్టి పరిస్థితుల్లోనే ఈ కార్యక్రమాన్ని ఆపకూడదని అన్నారు. గహనిర్మాణాలకు సంబంధించి నిర్ణయించుకున్న లక్ష్యాలను చేరే విధంగా వేగవంతం చేసి పనులు పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో సౌకర్యాలను పెంపొందించేందుకు నిర్మిస్తున్న గహనిర్మాణాల పనులను వేగవంతం చేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అసైన్మెంట్ భూములకు సంబంధించి జిల్లాలో 3,110 మందికి 3,581 ఎకరాలు ఇవ్వాలని భావించడం జరిగిందని, ఈకార్యక్రమాన్ని వెంటనే పూర్తి చేయాలనన్నారు. రీసర్వే కార్యక్రమంలో ప్రభుత్వ నిర్ణయం మేరకు మొదటిదశ పూర్తి అయిందని, మొదటి దశలో సర్వేరాళ్లు నాటే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా రెండవ దశలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను వేగవంతం చేసి 13 నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. గహనిర్మాణాల సముదాయంలో జరుగుతున్న సోప్ పిట్‌ల నిర్మాణంకు సంబంధించి అంచనాలను రెండు రోజుల్లో చేయాలని అన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ రాజశేఖర్, జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ గౌస్ బాషా, చిత్తూరు ఆర్డీవో రేణుక, డ్వామా పిడి గంగాభవాని, పిడి హౌసింగ్ పద్మనాభం, జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్ర రావు, సమగ్ర శిక్ష ఎస్ఎస్ఏ వెంకట రమణారెడ్డి, డిఎల్‌డిఓ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

మాతాశిశు మరణాలు తగ్గించాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రభావతి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఓ.ప్రభావతి దేవి, స్పెషల్ కమిషనర్ వైద్యఆరోగ్యశాఖ విజయవాడ వారి జూమ్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ప్రోగ్రాం అధికారులకు 102 తల్లీబిడ్డ ఎక్స్ప్రెస్ ద్వారా విపులంగా అవగాహన తీసుకురావాలని, అన్ని డివిజన్లోనూ ఈ కార్యక్రమం నిర్వహించాలన్నారు. దీని ద్వారా ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని మాత శిశు మరణాలను తగ్గించాలని కోరారు. తల్లిబిడ్డ ఎక్స్ప్రెస్ ద్వారా హైరిస్ ప్రెగ్నెంట్ ఉమెన్, గర్భిణీలు ఎవరైతే సివియర్ అనిమిక్ ప్రెగ్నెంట్ ఉమెన్ ఉన్నారో వారిని ఇంటి వద్ద నుండి ఆసుపత్రికి తీసుకువచ్చి, రక్తమార్పిడి అయిన తర్వాత ఇంటికి చేర్చడం జరుగుతుందని తెలిపారు. సురక్షితమైన ఆరోగ్యవంతమైన ప్రసవం జరగడానికి ఇంటి వద్ద నుండి ఆసుపత్రికి కూడా ఉచితంగా తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ రవాణా సౌకర్యం అందించడం జరుగుతుంది. ఈ రవాణా సౌకర్యానికి గర్భిణులు అందరూ వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్, డాక్టర్ మాధవి, డాక్టర్ సుదర్శన్, డాక్టర్ సందీప్ డాక్టర్ శిరీష, శ్రీనివాసులు, జార్జ్, రేణుక ప్రభ, శ్రీవాణి, రామ్మోహన్, జయరాముడు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం అమ్మినా.. కొన్నా.. కఠినచర్యలు

తహశీల్దార్ రవికుమార్

ప్రజాశక్తి- కార్వేటినగరం:
రేషన్‌కార్డుదారులకు ప్రభుత్వం అందించే రేషన్ బియ్యాన్ని అమ్మినా కొనుగోలు చేసిన కఠినచర్యలు తప్పవని మండల తహసీల్దార్ రవికుమార్ తెలిపారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తహసీల్దార్ మాట్లాడారు. జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు ఆదేశాల మేరకు ప్రజాపంపిణీ ద్వారా ప్రభుత్వం దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న వారికి సరఫరా చేసే రేషన్ బియ్యాన్ని అమ్మడం, కొనడం నేరమని, అలా ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించిన వారికి ప్రభుత్వం అందించిన రేషన్‌కార్డును రద్దు చేయడం జరుగుతుందని, దీంతో కార్డు ద్వారా పొందుతున్న అన్ని సదుపాయాలను కోల్పోతారని హెచ్చరించారు. మండల పరిధిలో ఎక్కడైనా రేషన్ బియ్యం అమ్ముతున్నట్లు, కొనుగోలు చేసినట్లు తెలిసినా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైనా అవినీతి జరిగినట్లు తెలిసినా 94910 77031 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు.


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్

త్యాగమూర్తులను స్మరించుకుందాం: మంత్రి రోజా

ప్రజాశక్తి - నగరి: బానిస సంకెళ్ల నుంచి విముక్తి ప్రసాదించిన వర దాతలైన త్యాగమూర్తులను స్మరించుకుందామని రాష్ట్ర పర్యాటక, సాంస్కతిక, యువజనాభివద్ధి శాఖ మంత్రి ఆర్కే రోజా పేర్కొన్నారు. బుధవారం నగరి పట్టణ పరిధిలోని డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్‌సెంటర్ ఆవరణలో ఆజాదీ కా అమత్ మహోత్సవ్‌లో భాగంగా నిర్వహించిన నా మట్టి-నాదేశం కార్యక్రమంనకు మంత్రి, జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రోజా జిల్లా కలెక్టర్‌తో కలిసి మొక్కలు నాటారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎందరో సమరయోధుల త్యాగనిరతితో పాటు స్వాతంత్ర్యం ఎంత విలువైందో భావితరాలకు చెప్పేందుకు నా మట్టి నాదేశం కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ సుజన, మున్సిపల్ చైర్మన్ నీలమేఘం, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలకష్ణ, మున్సిపల్ డీఈ నరేష్, హౌసింగ్ డీఈ శంకరప్ప, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే ప్రసాద్, సంబంధింత అధికారులు, కౌన్సిలర్లు మహిళా సమాఖ్య సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాత్రికి రాత్రే చెట్టు మాయం

ప్రజాశక్తి- శాంతిపురం: రాళ్ళబూదుగూరు జూనియర్ కళాశాల పక్కన కొందరు ప్రైవేటు వ్యక్తులు లేవుట్ వేయడానికి రోడ్డు పక్కన దశాబ్దాలుగా ఉన్న పెద్ద కర్పూరం చెట్లను రాత్రికిరాత్రే ట్రాక్టర్లు జేసిబిలతో నరికి తొలగించారు. అసలు అక్కడ ఏ చెట్లు ఉన్నట్లుగా కనీసం ఆనవాలు కూడా లేకుండా భూమిని చదును చేశారు. ఇంత బహిరంగంగా ప్రభుత్వ ఆస్తులను ధ్వంసంచేస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం వీటిపై దష్టి సాధించకపోవడం కొసమెరుపు. ఈవ్యవహారం మొత్తం నాయకులు అధికారుల అండదండలతోనే జరుగుతోందని పట్టణ ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. చెరువుల నుంచి భారీగా మట్టిని ట్రాక్టర్లలతో తరలిస్తున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం శోచనీయం.

నేత పరిశ్రమకు అండగా నిలబడ్డాం: మంత్రి రోజా

ప్రజాశక్తి- నగరి: నేత పరిశ్రమకు అండగా నిలబడ్డామని రాష్ట్ర పర్యాటక, సాంస్కతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా అన్నారు. నేత కార్మికులు ఎక్కువగా నివశించే మున్సిపల్ పరిధి సత్రవాడలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పర్యటించారు. నాలుగేళ్ళలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్దిని నివాశితులకు వివరిస్తూ సంక్షేమ బుక్‌లెట్స్‌ను అందజేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ మరమగ్గ కార్మికులకు అనేక విధాలుగా తాము అండగా నిలబడ్డామన్నారు. 20.5లక్షల మీటర్ల ప్రభుత్వ యూనిఫామ్ ఆర్డర్లను అందించడం జరిగిందన్నారు. ఈ ఆర్డర్లు 3వేల మందికి కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో ఉపాధి కల్పించిందన్నారు. ఆప్కో వారి బైలా సవరణ చేసి మరమగ్గ కార్మికలకంటూ ఆర్డర్లు తెప్పించడం జరిగిందన్నారు. నవీకరణ దిశగాను నేతపరిశ్రమను నడపాలన్న ఆకాంక్షతో ఆటోలూమ్, అండర్‌పిక్ లూమ్, పట్టుచీరల తయారీ యంత్రాలు అంటూ అత్యాధునిక మరమగ్గాలు అహ్మదాబాద్ మరమగ్గ తయారీ సంస్థతో చర్చించి ట్రయల్ రన్ క్రింద తెప్పించి శిక్షణ అందించడం జరిగిందన్నారు. నేత పరిశ్రమకు చెందిన వారి వ్యాపారాలను దష్టిలో ఉంచుకొని ఏకాంబకుప్పం రైల్వేస్టేషన్ నుంచి గతంలో ఆపిన ట్రైన్లు అధికారులతో చర్చించి పునరుద్దరించడం జరిగిందన్నారు. టీడీపీ నాయకులకు అధికారదాహం తప్ప ప్రజాశ్రేయస్సు పట్టదన్నారు. పద్నాలుగేళ్లు పాలించిన ఆ పార్టీ ప్రజలకు ఏం మేలు చేసిందో ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, వైస్‌చైర్మన్ బాలన్, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలకష్ణ, మున్సిపల్ పార్టీ కన్వీనర్ బీఆర్వీ అయ్యప్పన్, జిల్లా నేత అనుబంధశాఖ అధ్యక్షులు కన్నాయిరం, మున్సిపల్ సచివాలయ కన్వీనర్ దయానిధి, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, మెప్మా టీఎల్ఎం సునీత, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సదుం ఎస్సైకి...

ప్రజాశక్తి -సోమల:
మండల కేంద్రమైన సదుం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఎస్సై మారుతి స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా చిత్తూరులో జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, ఎస్పీ రిషాంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. మండలంలో అటవీశాఖలో పనిచేస్తున్న ఎఫ్‌బిఓ మహేష్‌కు జిల్లా కలెక్టర్ ఉత్తమ సేవాపురస్కారాన్ని అందజేశారు. మండలంలో ఇద్దరు ప్రశంసా పత్రాలను అందుకోవడంతో మండలస్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు వారిని అభినందనలతో ముంచేత్తారు.

కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న ఎస్సై మారుతి

ఉత్తమ సేవలకు నలుగురికి...

సోమల: విధినిర్వహణలో ఉత్తమ సేవలు అందజేసినందుకుగాను మండలంలో నలుగురు ప్రభుత్వ ఉద్యోగులు స్వాతంత్ర దినోత్సవం రోజు జిల్లా కేంద్రంలో జిల్లాస్థాయి అధికారులు ప్రశంసాపత్రాలను అందజేశారు. పెద్ద ఉప్పరపల్లి పశు వైద్యాధికారిని చందన ప్రియ, విఎల్‌ఓ నరసింహారెడ్డి, ట్రాన్స్కో ఏఈ మహేందర్ రెడ్డి, సోమల పోలీస్ స్టేషన్ రైటర్ మునిప్రసాద్ ప్రశంసాపత్రాలు పొందారు. వీరిని మండల అధికారులకు పలువురు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

సిఐ అశోక్ కుమార్‌కు ప్రశంసాపత్రం

గంగవరం: పోలీస్‌శాఖలో అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను గంగవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్‌కుమార్‌కు చిత్తూరు జిల్లా కలెక్టర్ షన్మోహన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా సిఐకి పోలీస్‌స్టేషన్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

ప్రశంసా పత్రాన్నిఅందుకుంటున్న సిఐ అశోక్ కుమార్

అవార్డు గ్రహీతలకు సన్మానం

ప్రజాశక్తి -పుంగనూరు:
జిల్లా కలెక్టర్ నుండి ఉత్తమ సేవాపురస్కారం అవార్డు అందుకున్న తహశీల్దార్ సీతారాం, గహనిర్మాణ శాఖ ఏఈ హేమంత్ కుమార్‌ను బుధవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా తహశీల్దార్ సీతారాం గహ నిర్మాణశాఖ ఏఈ హేమంత్ కుమార్ ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డును అందుకున్నారు. వారు ఇదే స్ఫూర్తితో పేద ప్రజలకు అవసరమైన మరెన్నో సేవలు అందించి మరెన్నో ఉత్తమ అవార్డులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు రాజా, బాలాజీ, ఇమామ్, కష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు అధికారులకు ఉత్తమ అవార్డు

గంగాధర నెల్లూరు: మండలంలో పనిచేస్తున్న ముగ్గురు అధికారులకు ఉత్తమ అవార్డు లభించాయి. వీరిలో ఎంపీడీవో బి.శ్రీదేవి, సిడిపివో జి.వినతశ్రీ, ఎస్ఐగా బి.రామాంజినేయులు చిత్తూరు పోలీస్ గ్రౌండ్ లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మంత్రి ఉషశ్రీ చరణ్ చేతుల మీదుగా ఉత్తమ అధికారులుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

అవార్డు అందుకుంటున్న ఎంపిడిఓ శ్రీదేవి

అవార్డు అందుకుంటున్న సిడిపివో వినతశ్రీ

అవార్డు అందుకుంటున్న ఎస్ఐ రామాంజనేయులు

మామిడి రైతులు సూచనలను పాటించాలి

ప్రజాశక్తి-సోమల: మామిడి తోటలు కలిగిన రైతులు ఉద్యానశాఖ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు సూచనలు తప్పక పాటిస్తే అధిక దిగుబడులు సాధించి నాణ్యమైన పంట వచ్చి గిట్టుబాటు ధర లభించే అవకాశం ఉందని జిల్లా ఉద్యాన అధికారి మధుసూదన రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన సోమల ఎంపీడీవో కార్యాలయ సమీపంలోని సమావేశపు గదిలో ఉద్యానశాఖ అధికారుల ఆధ్వర్యంలో మామిడి రైతులకు ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మామిడి కాయలు కోసిన 10 నుండి 15 రోజుల తరువాత అడ్డదిడ్డంగా పెరిగిన ఎండు కొమ్మలను పూర్తిగా తొలగించాలని, కత్తిరించిన కొమ్మ భాగానికి 10 గ్రాముల సిఒసిని ఒక లీటరు నీటిలో కలిపి కొమ్మ భాగానికి పూయాలని తెలిపారు. పూత నిలవడానికి ఆర్కా మాంగో స్పెషల్ అనే ఐఐహెచ్ఆర్ పోషకాన్ని ఒక లీటరు నీటిలో 8 గ్రాములు కలిపి పిచికారి చేయాలని సూచించారు. మండలంలో 3వేల హెక్టార్లలో మామిడి సాగు జరుగుతోందని మొత్తం 6700 మంది రైతులు మామిడి తోటలు వేసి సాగు చేస్తున్నారని తెలిపారు. ఈ సదస్సులు, సమావేశాలు, శిక్షణలు జరిగినప్పుడు పూర్తిస్థాయిలో అందరూ రైతులు వచ్చి శాస్త్రవేత్తలు చెప్పిన సమాచారాన్ని విని రైతులకున్న అనుమానాలను శాస్త్రవేత్తలకు తెలిపి సరైన సలహాలు సూచనలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త రెడ్డి రాము, ఉద్యాన అధికారి సంతోషి కుమారి, రైతులు పాల్గొన్నారు.

ఉచిత బస్సు పాసులు పంపిణీ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: నగరంలోని కొంగారెడ్డిపల్లి వార్డు గాండ్లపల్లె నగరపాలక ఉన్నత పాఠశాలలో బుధవారం జిజేయం ఛారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రస్టీ గురజాల చెన్నకేశవ నాయుడు 225 మంది విద్యార్థులకు ఉచిత బస్సు పాసులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి సమాజ అభివద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గీతాంజలి, ఆర్‌టిసి అధికారులు తిరుమల నాయుడు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి రూ.50వేలు విరాళం: మండలంలోని మాపాక్షి గ్రామంలో వెలసిన ముత్యాలమ్మ అమ్మవారి 6వ ఆడినెల మహోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలో జిజేయం ఛారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రస్టీ గురజాల చెన్నకేశవ నాయుడు బుధవారం పాల్గొన్నారు. అనంతరం ఆయన ఆలయాభివృద్ధికి రూ.50వేలు విరాళంగా ఆలయ కమిటీ పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా గురజాల చెన్నకేశవ నాయుడును వారు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, సురేష్ యాదవ్, రాధాకృష్ణ, వెంకటేష్ యాదవ్, దేవేంద్ర, పెరియార్‌స్వామి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

సోమల

ప్రజాశక్తి-సోమల: సదుం మండలం బలిజపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నుండి సోమల మండలం సూరయ్యగారిపల్లె ప్రాథమిక పాఠశాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు జయప్రకాష్‌ను బలిజపల్లె పాఠశాలలో ఉపాధ్యాయ బందం, విద్యార్థులు ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. విద్యార్థుల విద్యాభివద్ధికి అహర్నిశలు కష్టపడి ఎంతో కషిచేశారని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీరాములు, ఎస్‌టియు రాష్ట్ర నాయకులు మోహన్ రెడ్డి, సోమల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య, ఉపాధ్యాయ బందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

యాదమరి: మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల బుడితిరెడ్డిపల్లికి మండలం నుండి బదిలీపై వెళ్లిన ఎం.షకీల్ అహ్మద్, జి.వేణుగోపాల్, కె.సంపత్ కుమార్, ఎం.శ్రీనివాసరావు ఏ.హరీష్, కే.రాజయ్యలను పాఠశాల ప్రధానోపాధ్యాయిని దేవకి బుధవారం ఘనంగా సన్మానించారు. ఆమె మాట్లాడుతూ వీరు ఎనలేని సేవచేశారని, పాఠశాల నాడు-నేడు పనులు ద్వారా రూపురేఖలు మార్చి విద్యార్థుల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు.

స్కేటింగ్ మారథాన్‌లో పిల్లల ప్రతిభ

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: నగరంలోని న్యూయార్క్ పాఠశాల ఆవరణలో స్కేటింగ్ మారథాన్‌ను నిర్వహించారు. బుధవారం ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వన్ టౌన్, టూ టౌన్ సిఐలు విశ్వనాథ రెడ్డి, మద్దయ్యాచారి విజేతలకు బహుమతులను అందజేశారు.

'టిడిపి జెండా దిమ్మెను తొలగించండి'

ప్రజాశక్తి-శాంతిపురం: మండల పరిధిలోని కోనేరు కుప్పం గ్రామపంచాయతీలో ఉన్న కోలాల తిమ్మనపల్లి గ్రామంలో మండల పరిషత్ పాఠశాల ఎదురుగా టిడిపి నేతలు పార్టీ జెండా దిమ్మెను ఏర్పాటు చేయడం పలు విమర్శలకు తావిస్తోంది. దీనిపై ఆ గ్రామస్తులు ప్రభుత్వ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. తమ ఊరి పాఠశాల ఎదురుగా జాతీయ పతాకం కంటే ఎత్తులో తెలుగుదేశం పార్టీ జెండాను ఏర్పాటు చేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. టిడిపి నేతలకు ఏ మాత్రం దేశభక్తి ఉన్నా వెంటనే అక్కడి నుంచి జెండా దిమ్మెను తొలగించి వేరే చోట నిర్మించుకోవాలని సూచించారు. పాఠశాల ఆటస్థలంలో ఓ పార్టీకి చెందిన జెండా దిమ్మెను ఏర్పాటు చేయడం మంచి పద్ధతి కాదన్నారు.

థామస్‌ను కలిసిన రమేష్

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి డాక్టర్ విఎం.థామస్‌ను బుధవారం చెన్నై ఫెర్టిలిటీ సెంటర్ హస్పిటల్‌లో చిత్తూరు పార్లమెంట్ ఎస్సీసెల్ అధికార ప్రతినిధి ఎన్.రమేష్, మురళిమోహన్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ 49 కొత్తపల్లిమిట్ట గ్రామానికి చెందిన ఎన్.రమేష్, కార్వేటినగరం మండలం చెందిన తెలుగు యువత అధ్యక్షులు టి.మురళీమోహన్ తమిళనాడులోని చెన్నైలో మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలోని సమస్యలపై చర్చించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి స్పందిస్తూ నియోజకవర్గ అభివద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

పాఠశాలలో ఎంఈవో-2 తనిఖీలు

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సోమల సమీపంలోని చెన్నయ్యగారిపల్లి ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని మండల విద్యాశాఖ అధికారి- 2 శివ రత్నమ్మ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనాన్ని, విద్యార్థుల హాజరు పాఠశాల పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని రుచికరంగా చిన్నారులకు వండిపెట్టాలని వంటలమ్మలకు సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో గర్భవతులు, బాలింతలకు, చిన్నారులకు అందించే పౌష్టికాహార సరఫరా ఏ విధంగా ఉందో తెలుసుకున్నారు.

'టీటీడీ కళ్యాణ మండపంలో మరమ్మతులు చేపట్టండి'

ప్రజాశక్తి-పుంగనూరు: పట్టణంలో ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో మరమ్మతులు చేపట్టాలని జిల్లా ప్రియాంక సేవాదళ్ అధ్యక్షులు ఎస్.సజ్జాద్ బాష బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. టిటిడి వారి కళ్యాణ మండపం ఎంతో ఉన్నత ఆశయంతో నిర్మించారని అయితే వాటి నిర్వహణ మాత్రం గాలికి వదిలేయడం బాధా కరమని అన్నారు. మారుతున్న కాల ప్రభావంతో పట్టణంలో ఉన్న కల్యాణ మండపాలన్నింటికీ అధికఅద్దెలు చెల్లించలేక వివాహాలు చేసేవారు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. టిటిడి వారి కళ్యాణ మండపం తక్కువ అద్దెకు లభించిన ఇక్కడ నీటి సమస్య, వర్షం పడితే మండలంలో వర్షపునీరు కారడం వంటి సమస్యలున్నాయని వీటిని మరమ్మతులు చేపట్టాలని కోరారు. టిడిపి పాలకమండలి స్పందించి ఈ కళ్యాణ మండపాన్ని ఆధునికరించి అన్ని వసతులు కల్పించాలని, పేద ప్రజలకి అందుబాటులోకి తేవాలని కోరారు.

గ్రామీణ ప్రజలకు అందుబాటులో వైద్యం

ప్రజాశక్తి-యాదమరి: ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలని యాదిమరి వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వేపనపల్లి గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ చిన్నచిన్న జబ్బులకు ఇక్కడే పరీక్షలు నిర్వహించి మందులు జరుగుతుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు వైద్యం కోసం సుదూర ప్రాంతాలు రాకుండా వారి గ్రామంలోనే వైద్యసేవలు అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ప్రతి ఒక్కరూ 104 సంచార వైద్యవాహనం వద్దకు వచ్చి చికిత్సలు చేయించుకుని అవసరమైన మందులు తీసుకోవాలని తెలిపారు. సిహెచ్ఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన 14 రకాల వైద్యపరీక్షలు ఈ వాహనం వద్దనే చేయడం జరుగుతుందన్నారు. గర్భవతులు ప్రతినెలా వాహనం వద్దకు వచ్చి వైద్యచికిత్సలు పొందాలని అన్నారు. కార్యక్రమంలో ఇంకా ఎంఎల్‌హెచ్‌పి దివ్యశ్రీ, ఆశా కార్యకర్తలు రమీల, భువనేశ్వరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉచిత అన్నదానం

ప్రజాశక్తి-కోట: కోటకు చెందిన సమన్వయ సేవా సమితి ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా భోజనం పెట్టి, ఆకలి తీర్చడంలో అనిర్వచనీయమైన తప్తి ఉంటుందని, తాము కొంతకాలంగా చేస్తున్న ఈ కార్యక్రమంలో కోట బిట్-2 ఎంపిటీసీ, వెంకటగిరి సాహెబ్ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు షేక్ మొబీన్ బాషా భాగస్వామ్యం కావడం ప్రశంసనీయమని తిరుపతి జిల్లా కోటకు చెందిన సమన్వయ సేవా సమితి ప్రతినిధులు పేర్కొన్నారు. కోటలోని ఈద్గా సమీపంలో బుధవారం సమన్వయ సేవా సమితి ఆధ్వర్యంలో, వెంకటగిరి సాహెబ్ ఛారిటబుల్ ట్రస్ట్ దాతత్వంతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వైసిపి తిరుపతి జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి, కోట బిట్-2 ఎంపిటీసీ షేక్ మొబీన్ బాషా సుమారు 100 మంది పేదలకు అన్నదానం, 50 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన కోట

ఎంపిటీసీ మొబీన్ బాషాను సమన్వయ సేవా సమితి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. మొబీన్ బాషా అన్నదాన వితరణ కార్యక్రమంలో పాల్గొని పేదలకు భోజనం వడ్డించారు. కార్యక్రమంలో సమన్వయ సేవా సమితి ప్రతినిధులు తమటం రమణమ్మ, షేక్ శంషాద్, లక్ష్మమ్మ, గౌరమ్మ, వెంకటగిరి ఛారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు అఖిల్, నదీమ్, మొయిన్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాగుల వితరణ

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: వడమాల పేట మండలం శ్రీ బొమ్మరాజపురం గ్రామ పంచాయతీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 1 నుండి 6వ తరగతి విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు సుబ్రమణ్యం రాజు అధ్యక్షతన సర్పంచ్ ఆర్.మణి రాజు, ఎంపిటీసీ కనకమ్మ, పాఠశాల విద్యా కమిటీ, స్పిక్ గ్రీన్ స్టార్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ రీజనల్ మేనేజర్ గంగాధర్, సిబ్బంది ఆధ్వర్యంలో ఉచితంగా నోటు పుస్తకాలు, బ్యాగులు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యానికి ప్రతి సంవత్సరం పేద

విద్యార్థులకు వితరణ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి, ఉమామహేశ్వర్ రెడ్డి, తిరుమల రావు, ముబారక్ ఆలీ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఏర్పేడు: మండలంలోని నచ్చనేరి పంచాయతీలోని దుర్గిపేరి గ్రామంలో నూతనంగా నిర్వహించబడిన శ్రీ విజయ గణపతి స్వామి వారి దేవాలయం పోస్టర్లను తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దెల గురుమూర్తి, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఏర్పేడు మండల వైసీపీ ఇన్‌ఛార్జ్ గున్నేరి కిషోర్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు నచ్చన్నేరి సర్పంచ్ముని రామిరెడ్డి, జడ్పిటిసి తిరుమలయ్య, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, మండల నాయకులు గురునాథం, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కు సన్మానం

ప్రజాశక్తి-రేణిగుంట: శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిని అంబేద్కర్ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంబేద్కర్ స్టార్ కష్ణ సన్మానించారు. బుధవారం రేణిగుంట మండలంలోని గాజులమండ్యం పంచాయతీ బాలాజీ నగర్‌లో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ బహుజన సంఘం నాయకులు గాలి రవి, చలపతి, గాజుల మండ్యం సర్పంచ్ గంగారీ రమేష్, వైసీపీ సీనియర్ నాయకులు పన్నీరు కాల్వ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రం

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై మంజునాథ రెడ్డి ఉత్తమ సేవలు అందించినందుకు తిరుపతి జిల్లాలో నిర్వహించిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో డిప్యూటీ సీఎం నారాయణస్వామి చేతుల మీదుగా మెరిట్ ప్రశంసా పత్రం అందుకున్నారు. దీంతో ఎస్సైకి తోటి పోలీస్ సిబ్బంది, మండల ప్రజలు అభినందనలు తెలుపుతూ, ఇలాంటి ప్రశంసా పత్రాలను మరెన్నో అందుకోవాలన్నారు.

వెంకటగిరి: రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా

వెంకటగిరి జిల్లా సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణి ఎం లక్ష్మి రాజ్యం అలసత్వం లేకుండా విధులు నిర్వహించినందుకు గాను ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డిలు అవార్డు అందించారు.

40 మందికి ఉద్యోగావకాశాలు

ప్రజాశక్తి-కార్వేటినగరం: రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఏర్పాటు చేసిన జాబ్‌మేళాలో 40 మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయని కార్వేటినగరం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటీఐ) ఏపిన్సిపాల్ మనోహర్రెడ్డి తెలిపారు. ఐటిఐ కళాశాలలో బుధవారం రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఐటీఐ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించారు. ఈసంసర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉన్నత చదువు అభ్యసించి నిరుద్యోగులుగా ఉంటున్న యువతకు పలు కంపెనీలు ఉద్యోగ అవకాశాలు కల్పించడం అభినందనీయమని అన్నారు. జాబ్‌మేళాకు సుమారు 62మంది అభ్యర్థులు హాజరు కావడంతో అందులో 40 మంది ఎంపికవ్వడం ఎంతో గర్వంగా ఉందన్నారు. అనంతరం జాబ్‌మేళాలో ఎంపికనైన విద్యార్థులకు అనుమతిపత్రాలను అందించారు. కార్యక్రమంలో నైపుణ్యాభివద్ధి సంస్థ అధికారులు చైతన్య, పవన్ కుమార్, అబ్దుల్, పలువురు అభ్యర్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన రామసముద్రం దిగువపేటలోని మోడ్రన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదువుతున్న 50 మంది విద్యార్థులకు వాసవివనిత క్లబ్ సభ్యులు పుస్తకాలు, పెన్నులు, ఇతర బహుమతులను అందజేశారు. పాఠశాలలోని విద్యార్థులకు పలు రకాల ఆటపాటల పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేసినట్లు ప్రధానోపాధ్యాయురాలు ఉష తెలి పారు. క్లబ్ ప్రెసిడెంట్ పూర్ణిమ, సెక్రటరీ జయలక్ష్మి, చైతన్య లక్ష్మి, వైస్‌ప్రెసిడెంట్ భారతి, సభ్యులు స్వప్న, నాగేంద్రప్రసాద్, గాయత్రి పాల్గొన్నారు.

రైతులకు చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి-నగరి: మండలంలోని ఎం.కొత్తూరు రైతుభరోసా కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా లోకధాలత్ పర్మినెంట్ చైర్మన్ ఎన్.రమేష్ బాబు రైతులకు చట్టాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయంలో విత్తనాలు, ఎరువుల కొనుగోళ్లలో ఏవైనా సమస్యలుంటే వాటిని చట్టం ద్వారా ఎలా పరిష్కరించుకోవచ్చు, న్యాయస్థానాన్ని ఎలా సంప్రదించాలో తెలిపారు. రైతులు చట్టాలపై అవగాహన కలిగి ఉండటం అవసరాన్ని ఆయన స్పష్టం చేశారు. అనంతరం బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఏపీపీ రామశాంతి, అడ్వకేట్ సోమసుందరం, వ్యవసాయ అధికారి రాఘవేంద్ర యాదవ్, సర్పంచ్ నరసింహులు పాల్గొన్నారు.

అకాల వర్షంతో దెబ్బతిన్న వరి

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: మండల కేంద్రంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి వరి పంట దెబ్బ తిన్నట్లు స్థానిక రైతులు వాపోయారు. అనంతరం రైతులు మాట్లాడుతూ మండలంలోని పల్లమాల, కాటూరు, కనమనంబేడు గ్రామాలలో సుమారు 150 ఎకరాల్లో వరిపంట నీట మునిగి తీవ్రంగా దెబ్బతినిందని, కోత దశకు చేరుకున్న వరి పంట అకాల వర్షంతో నేల కొరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నెలల పాటు కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో తీవ్రంగా నష్టపోయామన్నారు. ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరారు.

అగ్ని ప్రమాదంలో రూ.5లక్షల ఆస్తి నష్టం

ప్రజాశక్తి-పుంగనూరు: మండలంలోని పట్టపల్లి గ్రామ సమీపంలో ప్రమాదవశాత్తు అల్లనేరేడు తోటలో అగ్ని ప్రమాదం జరిగి రూ.5 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని పుంగనూరు అగ్నిమాపకశాఖ అధికారి సుబ్బరాజు బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పత్రపల్లి గ్రామానికి చెందిన రైతులు గంగులమ్మ భర్త వై.గంగిరెడ్డి, వై.పార్వతమ్మ భర్త నాగరాజ రెడ్డి, డిఎన్.సతీష్ బాబు చెందిన అల్లనేరేడు, ఉసిరి కాయల, మహగని తోటలో అగ్ని ప్రమాదం సంభవించి డ్రిప్పు పైపులు, పైపు వాలువలు పూర్తిగా ఖాళీ బూడిదైపోయిందని, ఈ అగ్ని ప్రమాదంలో తోట కొంతమేర నష్టం వాటిల్లిందని తెలిపారు. ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగిందని తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది సుమన్, కే.సురేష్ బాబు, పి.ప్రసాద్, ఎన్. రాజశేఖర్ , రఘుపతి మంటలను అదుపు చేశారు.

దరఖాస్తుల గడువు పొడిగింపు

ప్రజాశక్తి-క్యాంపస్: జవహర్ నవోదయ విద్యాలయలో 6వ తరగతి ప్రవేశ పరీక్షకు 2024-2025 విద్యా సంవత్సరానికి సంబంధించిన దరఖాస్తులను సమర్పించడానికి చివరి తేదీ ఈనెల 25వ తేదీ వరకు పొడిగించినట్లు, ప్రవేశ పరీక్ష విధానం, దరఖాస్తుల సమాచారానికి విశ్వం పోటీ పరీక్షల సమాచార కేంద్రంలో పొందవచ్చని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.యన్.విశ్వనాథ రెడ్డి బుధవారం తెలిపారు. మరిన్ని వివరాల కొరకు ఫోన్ 86888 88802 / 9399976999 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

టిడిపి నేత రమేష్ మృతికి సంతాపం

ప్రజాశక్తి-రామకుప్పం: మేజర్ గ్రామపంచాయతీ మిట్టపల్లి గ్రామంలో టిడిపి యువనేత నవీన్ తండ్రి, సీనియర్ నాయకుడు రమేష్ మృతికి నేతలు, కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు. బుధవారం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కుప్పం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పిఎస్ మునిరత్నం రమేష్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే టీడీపి జాతీయ అధయక్షుడు చంద్రబాబు నాయుడు ఓ ప్రకటనలో సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మునస్వామి, మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, నేతలు రామకృష్ణప్ప, గోపీనాథ్, త్రిలోక్, కన్నన్, విజయ్రెడ్డి, శ్రీనివాసులు, సత్యేంద్ర శేఖర్, సత్తి, మనోహర్, మహమ్మద్ రఫీ, జయశంకర్, విశ్వనాథ్, వెంకటాచలం, శంకరాచలం, వెంకటరమణ, మంజునాథ్, ఆదిల్ పాల్గొన్నారు.

రిపోర్టర్ సోమరామి రెడ్డి మృతికి నివాళి

ప్రజాశక్తి-రామకుప్పం: మండలంలోని బందార్లపల్లి పంచాయతీ, బగళనత్తం గ్రామానికి చెందిన మనం పత్రికా విలేకరి సోమరామిరెడ్డి (55) బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. టిడిపి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, టిడిపి శ్రేణులు, వైసిపి జెడ్పిటిసి నితిన్ రెడ్డి పార్టీ నేతలు, కార్యకర్తలు, కుప్పం నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ సభ్యులు ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి, వైసిపి పార్టీల నేతలు రూ.20వేల వారి కుటుంబానికి ఆర్థికసాయం అందించారు. వైసిపి సర్పంచ్ రాజగోపాల్, సీనియర్ నేత ఆరెళ్ల జయప్ప, ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి, నాగరాజు రెడ్డి, టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునస్వామి, మునిరత్నం, త్రిలోక్, కన్నన్, మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, రామకృష్ణప్ప, మునిరెడ్డి, విజయ్రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, విశ్వనాథ్, సత్తి, మంజునాథ్, ఆదిల్, సురేష్ పాల్గొన్నారు.

హైనా దాడిలో దూడ మృతి

ప్రజాశక్తి-రామకుప్పం: మండల పరిధిలోని పంద్యాల మడుగు గ్రామంలో హైనదాడిలో దూడ మృతి చెందింది. మంగళవారం రాత్రి అటవీ ప్రాంతంలో నుంచి హైనా పంటపొలాల వైపు సంచరించింది. గ్రామ సమీపంలోని సోమరామిరెడ్డికి చెందిన ఆవుల షెడ్డు వద్ద దూడపై తీవ్రంగా దాడిచేయడంతో దూడ మృతిచెందింది. దూడ రూ.50వేల విలువ చేస్తుందని బాధిత రైతు వాపోయాడు. అటవీ అధికారులు హైనా సంచరించిన పరిసరాల్లో పరిశీలించి గ్రామస్తులకు తగు సూచనలు, సలహాలు అందించారు. ప్రభుత్వం తమకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని బాధిత రైతు కోరారు.

భూతగాదాలో మహిళకు గాయాలు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: భూతగాదాలో మహిళకు గాయాలైన సంఘటన బుధవారం మండలంలోని టేకుమంద గ్రామంలో చోటు చేసుకున్నది. సీఐ నాగరాజు రావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నాగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాగమ్మకు వరలక్ష్మి, ఢిల్లీకుమార్, సాంబయ్య, నాగరాజులకు కొంత భూమిపై కోర్టులో వ్యాజ్యం జరుగుతోంది. బుధవారం పొలం వద్ద వరలక్ష్మి, ఢిల్లీకుమార్, సాంబయ్యగౌడ్, నాగరాజుల ట్రాక్టర్‌తో భూమిని దున్నడంతో నాగమ్మ, ఆమె ఆడబిడ్డ పున్నమ్మ ఇద్దరు అడ్డుకున్నారు. దీంతో వీరి మధ్య జరిగిన గొడవలో పున్నమ్మ తీవ్రంగా గాయాలయ్యాయి. ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని తగువారి పల్లి పంచాయతీ ముద్దు బంగారు నగర్‌లో బుధవారం చోటు చేసుకుంది. సిఐ నాగరాజు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ముద్దు బంగారునగర్‌లో బాబు అతని భార్య శారద (42) కాపురముంటున్నారు. ఈమె జిల్లా వైద్య కార్యాలయంలో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నారు. వీరికి వివాహమై 20 సంవత్సరాలు అవుతున్న పిల్లలు లేకపోవడంతో భార్యను నిత్యం బాబు వేధిస్తుండేవాడు. భర్త వేధింపులు భరించలేక బుధవారం ఉదయం ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు గమనించి ఆమెని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షించిన వైద్యులు ఆమె అప్పటికే మతి చెందినట్లు నిర్ధారించారు. శవ పరీక్ష అనంతరం మృత్యురాలు శారద అన్న శివశంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్టు పోలీసులు తెలిపారు.

టీడీపీ అభ్యర్థి మున్నయ్య ఏకగ్రీవం

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని కాటూరు గ్రామపంచాయతీలో గల 6వ వార్డు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి తిరుమల శెట్టి మున్నయ్య ఏకగ్రీవంగాఎన్నికవడంతో ఆయనకు మండల టీడీపీ తరపున ఆ పార్టీ కార్యాలయంలో నాయకులు బుధవారం సన్మానించారు. అనంతరం మున్నయ్య మాట్లాడుతూ నా విజయానికి సహకరించిన కాటూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు కష్ణమూర్తి, ఎక్స్ సర్పంచ్ శశియాదవ్, తెలుగుదేశం మండల పార్టీ కార్యదర్శి శ్రీనివాసులు, సర్పంచ్ చిరంజీవి, చికోలు సురేసు,ఆనంద్ తదితర కార్యకర్తలు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE :: NAGARI
O.S.NO. 78 / 2021

Between: -
K. SELVARAJ,
S/o Late. K. Kanneppa mudali,
Residing D.No. 14-10-310, M.D.O. Office Street,
Nagari Town & Municipality,
Chittoor Dist, A.P. ....Plaintiff
And:-
N. KRISHNAIAH,
S/o, Subramanyam,
Residing at Athimambakam Village,
Nindra Mandal, Chittoor Dist, A.P
.....Defendant

Notice to Defendant

Please take notice that the above suit is filed by the Plaint Against you for recovery of suit Amount and the said suit posted for Your Appearance before this Hon'ble Court on 28-08-2023 at 10.30 A.M Either in person or through counsel in the event of your failure to appear as afore said date the matter will be decided as Ex-parte.

The above suit is posted for Appearance of Defendant, 28-08-2023.

" By order of court",
P. CHIRANJEEVULU, B.A., B.L.,
Advocate for Petitioner/Plaintiff,
Nagari.